వాల్‌పోస్టర్ విడుదల చేసిన లక్ష్మారెడ్డి

వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

మిడ్జిల్, ఫిబ్రవరి 20: మండలంలోని వేములలో శివాంజ నేయ స్వామి ఆలయ వార్షికోత్సవ వాల్‌పోస్టర్‌ను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి స్థానిక నాయకులతో కలిసి గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ యాదయ్య, మాజీ ఎంపీపీ సుదర్శన్, మాజీ జెడ్పీటీసీ శశిరేఖా బాలు, జగన్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నారాయణ్‌రెడ్డి, వీరా డ్డి, బంగారు, భీమ్‌రాజ్, నవీన్ చారి, లింగం గౌడ్ ఆంజ నేయులు, శ్రీనివాస్‌గౌడ్, నర్సింహ, భాస్కర్‌చారి, అయ్యప్ప డ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి కృషి చేస్తాం

● పాలమూరు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే యెన్నం

హన్వాడ, ఫిబ్రవరి 20: కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల సంక్షేమం కోసం పని చేస్తుందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఇబ్ర హీంబాద్ సమీపంలో రూ.2.92 కోట్లు, ఎనమిది తండాల్లో రూ.2.88 కోట్లతో 33కేవీ విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణానికి శంకు స్థాపన చేశారు. సల్లోనిపల్లి, హన్వాడ, టంకర, కొత్తపేట, ఇబ్రహీంబాద్‌లోని ప్రభుత్వం పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే ఆత్మీయకానుగా 2డీ, 3డీ యాని మేషన్ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పదో తరగతి వార్షిక పరీక్షల్లో మహబూబ్‌నగర్‌ను మొదటి స్థానంలో నిలపాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఓవర్ లోడ్ సమస్యలతో రైతులు ఇబ్బంది డుు పడొద్దని మండలానికి రెండు విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అని తాడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజ మేఖ మార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్, తాసీల్దార్ కిష్ట్యానాయక్, ఎంపీడీవో యశోదరమ్మ నాయకులు వన నీత, సుధాకర్‌రెడ్డి, కృష్ణయ్య, షాబీర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

రీసర్వేకు గ్రామస్తులు సహకరించాలి

● జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ● ఉదండాపూర్ నిర్వాసితులతో సమావేశం

ఉదండాపూర్ నిర్వాసితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల, ఫిబ్రవరి 20: ఉదండాపూర్ ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీకి సంబం ధించి గ్రామంలో శుక్రవారం నుంచి రీసర్వే చేయిస్తామని, గ్రామస్తులందరూ సహకరించాలని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి గ్రామస్తులను కోరారు. ఉదండా పుల్ గ్రామానికి చెందిన భూనిర్వా సితులకు పునరావాస ప్యాకేజీ ఇవ్వాలంటూ భూనిర్వాసితులు 9రోజులుగా నిరసనదీక్షలు నిర్వహిస్తున్నారు. బుధవారం జడ్చర్లలో బిక్షాటనతో నిరసన వ్యక్తం చేయాలని వచ్చిన నిర్వాసితులను పోలీసులు అడ్డుకుని వారితో మాట్లాడి గురువారం ఆర్డీ వోను తీసు కొచ్చి పరి హారంపై క్లారిటీ ఇప్పిస్తామని వారికి సర్దిచెప్పి పంపించారు. అయితే విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అదనపు కలెక్టర్ మోహన్ రావు, ఆర్డీవో, తాసీల్దార్‌తో కలసి గ్రామంలో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో వారికి ఏం కావాలనే విష యాలను ఒక్కొక్కరితో మాట్లాడించి వారి కోరికలను నమోదు చేసుకున్నారు. అయితే ఈ సందర్భంగా నిర్వాసితులు మాట్లాడుతూ.. తమకు ఆర్‌అండ్‌ఆర్ పరిహారం పెంచి ఇవ్వాలని, 2021లో ప్రక టించిన విధంగా కాకుండా ఇప్పుడు 18ఏండ్లు నిండిన ప్రతిఒక్కరికీ పునరావాస ప్యాకేజీ ఇవ్వాలని కోరారు. అదేవిధంగా గ్రామంలో ఇండ్లున్న వారందరికీ ఇంటి నిర్మా ణ తోపాటు స్థలాలకు కూడా పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవి ధంగా ఇంటిస్థలాలకు పట్టాలే లేనివారికి కూడా ఇంటిస్థలాన్ని పరిగణలోకి తీసుకుని పరిహారం చెల్లించాలని, పరిహారం చెల్లిం పులో ఆలస్యమైనందున పరిహారం పెంచి ఇవ్వాలని కోరారు. అదేవిధంగా గ్రామంలో భూములు, ఇండ్లు ఉండి బతుకు డుపు కోసం వలసవెళ్లిన వారికి కూడా పునరావాసం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భూనిర్వా సితులకు పరిహారం పెంచి ఇప్పించే బాధ్యతనాదన్నారు. నాకు పార్టీకన్నా నా ఎమ్మెల్యే పదవికన్నా మీకు న్యాయం చేయడమే ముఖ్యమన్నారు. మీకు న్యాయం జరగకపోతే మీతోపాటు నేను కూడా ధర్నాలో కూర్చుంటానన్నారు. ఉదం డాపూర్ ముంపు బాధిత రైతులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద ఇచ్చే మొత్తాన్ని కచ్చితండా పెంచేలా చూస్తానన్నారు. రీస ర్వేకు సహకరించాలని, సర్వే పూర్తయితేనే అవార్డు పాస్ పరి హారం చెల్లిం చడం జరుగుతుందన్నారు.

మహిళ లకు పెద్దపీట: ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యేలు

నారాయ ణపేట టౌన్, ఫిబ్రవరి 20 : కాంగ్రెస్ పార్టీ మహి ళలకు పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే పర్ణికా డ్డి అన్నారు. గురువారం అప్ప క్‌పల్లి శివారులో ఉన్న మెడికల్ కళాశాల వద్ద మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, అచ్చం పేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్‌లతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో రాష్ట్రంలోనే మొదటి సారిగా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నడిచే పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేసుకుమన్నారు. ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ పేట కొడంగల్ ఎత్తి పోతల పథకం ద్వారా ఈ ప్రాంతం సస్యశ్యామలంగా మారు తుందని పేర్కొన్నారు. ఎమ్మె ల్యేలు వంశీ కృష్ణ, శంకర్‌లు మాట్లాడుతూ మక్తల్, నారాయణపేట, కొడంగల్ ప్రాంతాలకు సాగు, తాగునీరు అందించాలని సీఎం రేవం తెడ్డి కంకణం కట్టుకున్నట్లు చెప్పారు. అనంతరం సభ ఏర్పాట్లను పరి శీంచారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా,Smt. Nayini Laxmi Devi W/o Nayini Muralidhar Goud, aged 34 years, Occ: House hold, R/o H.No.2-196, Harijanwada, Bhoothpur Village and Mandal, Mahabubnagar Dist. **Applicant / Borrower,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఏలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part and parcel of residential house open plot No.23, total extent 167 Sq.Yards in sy. no. 80&81, block no.9, Sai Nagar Colony, situated within the limits of Bhoothpur Village & Mandal, Mahabubnagar. **Boundedby: East:** Plot No.24, **West:** Plot No.22, **North:** Land Of Others, **South:** 20ft Road.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

యువత మత్తుకు దూరంగా ఉండాలి

● ఇంటలిజెన్స్ డీఎస్పీ రమణారెడ్డి

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 20: యువత మత్తుకు దూరంగా ఉండాలని ఇంటలి జెన్స్ డీఎస్పీ రమ ణారెడ్డి సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వశాఖ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ డిఫెన్స్ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో 'గంజాయి, డ్రగ్స్ నిర్మూలన-యువతపై వాటి ప్రభావం' అనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రమ ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. యువత మత్తు, మత్తుపదార్థాలకు దూరంగా ఉండి కేరీర్‌ను కాపాడుకోవాలన్నారు. మత్తుతో కుటుంబం నాశనం కావడమే కాకుండా విద్యార్థుల బంగారు భవిష్యత్ పాడువుతుందని తెలిపారు. ఎవరైనా మత్తు, సంబంధిత పదార్థాలు విక్ర యిచినా, వాడిన కఠిన మైన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. సమాజశ్రేయస్సు కోసం ప్రతి యువతీ, యువకులు నిబంధనలు కచ్చితంగా పాటించి వారి బంగారు భవిష్య త్తు ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. అంతకుముందు కళా జాత బృందం ఆధ్వర్యంలో డ్రగ్స్ నియంత్రణపై రూపొం దించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. డ్రగ్స్‌తో కలిగే అనర్థాలను వివరించే పోస్టర్లను ప్రదర్శిస్తూ కరపత్రాలను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమాల్లో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రాజేంద్రప్రసాద్, జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాసులు, ఎక్సైజ్ సీఐ వీరారెడ్డి, జిల్లా యువజన అధికారి కోటానాయక్, డ్రగ్ ఇన్స్పెక్టర్ రుబియా సుల్తానా, అధ్యాపక బృందం, కళా జాత బృందం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇంటలిజెన్స్ డీఎస్పీ రమణారెడ్డి

అంత్యోదయ లబ్ధిదారులకు చక్కెర ఇవ్వాల్సిందే..

● రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి 20: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రేషన్ షాపుల్లో అంత్యోదయ కార్డు లబ్ధిదారులకు ప్రతినెలా కిలో చక్కెర పంపిణీ చేయాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివా సెడ్డి సూచించారు. రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు ఆనంద్, గోవర్ధన్‌తో కలిసి గురువారం జడ్చర్ల మండలం మాచారంలోని ఓ రేషన్‌షాపు, అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. మొదట మాచారంలోని ఓ రేషన్ షాపును తనిఖీ చేశారు. రేషన్‌షాపు పరిధిలో ఎన్నికార్డులున్నాయి, ప్రతినెలా బియ్యం స్టాక్ ఎంత తెచ్చుకుంటున్నారన్న విషయంపై ఆరా తీశారు. అంత్యోదయ కార్డులు ఎన్ని ఉన్నాయని, ప్రతినెలా వారికి చక్కెర పంపిణీ చేస్తున్నారా అని డీలర్ జగన్నా థును ప్రశ్నించారు. అంత్యోదయ కార్డు లబ్ధిదారులకు చక్కెర ఇవ్వడంలేదని రేషన్ డీలర్ సమాధానం చెప్పడంపై ఫుడ్ కమిషన్ చైర్మన్, సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తూ అంత్యోదయ లబ్ధిదారులకు ప్రతినెలా కిలో చక్కెర ఇవ్వాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టికా హారం పంపిణీపై ఆరా తీశారు. పిల్లల కోసం వండిన సాంబర్‌లో కూరగాయలు లేక పోవడంపై ఫుడ్ కమిషన్ చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విధంగా చిన్నసైజు గుడ్లు సరఫరా కావడంపై వెంటనే గుడ్ల కాంట్రాక్టర్ బిల్లులు ఆపాలని అధికారులను ఆదేశించారు. పలువురు గర్భిణులు, బాలింతలతో మాట్లాడి వివరాలను నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో డీడబ్ల్యూవో జరీనాబేగం, డిప్యూటీ డీఎంహెచ్‌వో శశికాంత్, డీఎస్‌వో వెంకటేశ్, సీడీపీవో శోభారాణి, ఎంపీడీవో విజ య్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, చిత్రంలో కలెక్టర్ విజయేందిరబోయి

ఫిర్యాదుల పెట్టెలు ఏర్పాటు చేయాలి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 20: గురుకుల విద్యాలయాలు, వసతి గృహాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, రేషన్ దుకా ణాల వద్ద సంబంధిత అధికారుల వివరాల తోపాటు ఫిర్యా దు పెట్టెలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివా సెడ్డి సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న గుడ్డు నాణ్యత బాగాలేదని, చాలా చిన్నగా ఉందనే ఆరోపణలు ఉన్నాయని.. అలాంటి వాటిని సప్లయర్స్ నుంచి తీసు కోకుండా వెనక్కి పంపి మంచివాటిని తీసు కోవాలని కమిషన్ సభ్యులు ఆనంద్, గోవర్ధన్ డ్డి సూచించారు. కలెక్టర్ విజయేం డు బోయి మాట్లాడుతూ.. కమిటీ చైర్మన్, సభ్యుల సూచనలు, సలహాలు తప్పకుండా పాటిస్తామని లోటుపాట్లను సరిదిద్దుతామని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్ రావు, జెడ్పీ సీఈవో వెంక టెడ్డి, డీఆర్డీవో నర్సింహులు, జిల్లా సంక్షేమ అధికారిణి జరీనా బేగం, డీఎస్‌వో వెంకటేశ్, ఆర్డీవో అనిల్, డీఎం హెచ్‌వో కృష్ణ, డీఈవో ప్రవీణ్‌కుమార్, డీటీడబ్ల్యూవో, తాసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

సీఎం వస్తున్నారని..

ధన్వాడలో రోడ్డు పక్కన చెత్తను తొలగిస్తున్న సిబ్బంది

మరికల్,/ధన్వాడ, ఫిబ్రవరి 20 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నారాయణ పేట జిల్లా పర్యటన దృష్ట పెద్ద సారూ వస్తున్నరని గురువారం నారాయణ పేట నుంచి మరికల్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న మురుగు కాల్వలను శుభ్రం చేయడం తోపాటు చెత్త చెదారాన్ని ఆయా గ్రామాల్లో గ్రామ పంచాయతీ సిబ్బంది తొల గిస్తున్నారు. అధికారుల ఆదేశాల మేరకు ఈ పనులు చేస్తున్నట్లు సిబ్బంది తెలిపారు.

ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించనున్న సీఎం

మరికల్, ఫిబ్రవరి 20 : గత ప్రభుత్వంలో రూ.7కోట్లతో నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మండల కాంప్లెక్స్ భవనాన్ని శుక్రవారం ముఖ్యమంత్రి రేవం తెడ్డి నారాయణ పేట జిల్లా కేంద్రంలో ప్రారం భిం చనున్నట్లు అధికారులు తెలిపారు. తెలంగాణలో ఎక్కడాలేని విధంగా మరికల్ మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ మండల కాంప్లెక్స్ భవన నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే రాజేందర్ డ్డి నాటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఒప్పించి రూ.7కోట్లు మంజూరు చేయించి భవన నిర్మాణాన్ని పూర్తి చేయించారు. గత ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధినే ఈ ప్రభుత్వం అభివృద్ధి చేసినట్లు చూపిస్తుందని గ్రామస్తులు చర్చిం చుకుంటున్నారు.

బందోబస్తు ఏర్పాట్లు పరిశీలన

నారాయణపేట, ఫిబ్రవరి 20 : శుక్రవారం సీఎం రేవం త్‌రెడ్డి జిల్లా పర్యటన నేప థ్యంలో మల్టీ జోన్ 2 ఐజీపీ సత్యనారాయణ, జోగుళాంబ జోన్ 7 డీఐజీ ఎల్‌ఎస్ చౌహాన్, ఎస్పీ యోగేశ్ గౌతమ్‌తో కలిసి ముందస్తు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఐజీపీ సత్యనారాయణ మాట్లాడుతూ సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తునమన్నారు. బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు చేశామని తెలిపారు.

ఏర్పాట్లపై సూచనలు ఇస్తున్న ఐజీపీ సత్యనారాయణ

సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర బృందం

నారాయ ణపేట, ఫిబ్రవరి 20 : పేట జిల్లా కేంద్రానికి సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం రానున్న నేపథ్యంలో సీఎం పర్యటన ఏర్పాట్లను రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ క్రిష్టినా, ఎడ్యు కేషన్ డైరెక్టర్ నర్సిం హాడ్డి, ఐఆం డీఆర్ కమిషనర్ హరీశ్, కలెక్టర్ సిక్తాపట్నాయక్, ఎస్పీ యోగేశ్‌గౌతమ్‌తో కలిసి పరిశీలించారు. సింగారం చౌరస్తా వద్ద హెలీప్యాడ్ స్థలాన్ని, నూతన పెట్రోల్ బంక్‌ను పరిశీలించారు. అనంతరం సీఎం భూమి పూజ చేసే ఇందిరమ్మ ఇంటి స్థలాన్ని పరి శీంచారు.

అధికారులకు సూచనలిస్తున్న రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ క్రిష్టినా

పొరపాట్లకు తావులేకుండా సీఎం కార్యక్రమాల ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో టీజీఎం ఐడీసీఈ దేవేందర్, ఎస్ఈ సురేందర్ డ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాంకిషన్ పాల్గొన్నారు.

నేడు పేటకు సీఎం రాక

నారాయణపేట, ఫిబ్రవరి 20 : నారాయణపేట మండలంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసేందుకు శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి రానున్నారు. మొదటగా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సింగారం చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన నూతన పెట్రోల్ బంక్‌ను ప్రారంభించి అనంతరం సమాఖ్య సభ్యులతో మాట్లాడనున్నారు. అనంతరం అప్పక్‌పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి స్థలానికి భూమి పూజ చేయనున్నారు. అనంతరం మెడికల్ కళాశాలకు చేరుకొని అక్కడ పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసి మెడికల్ కళాశాల విద్యార్థులచే చర్చించనున్నారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొననున్నారు.

ఉపాధ్యాయులైన విద్యార్థులు

మూసా పేట, ఫిబ్రవరి 20: మండలంలోని వేముల పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఆ పాఠశాల విద్యార్థులు ఉపా ధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రవీందర్, తులసి, శివరాణి, ఆంజనేయులు, ప్రసన్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

దోకూర్ పీఎస్‌లో..

దేవరకద్ర, ఫిబ్రవరి 20: మండలంలోని దోకూర్ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. డీఈవోగా వివేకానంద, ఎంఈవోగా ప్రదీప్, సీఎం వోగా భాను, హెచ్‌ఎంగా హరిణి, ఉపాధ్యాయులుగా అశ్విని, రామేశ్వరి, ప్రియ, సంతోష్, రాజ్‌తోపాటు మరికొంత మంది ఉపా ధ్యా యులుగా వ్యవహరించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంఈవో బాలరామ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దోకూర్‌లో ఉపాధ్యాయులైన విద్యార్థులు

వేములలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

వేగనియంత్రణకు చర్యలు

బాలానగర్ (రా జాపూల్), ఫిబ్రవరి 20: జాతీయ రహదారిపై వాహనాల వేగనియంత్రణకు పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తరచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న రాజా పుల్ చౌర స్తాలో వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు గురువారం ఎస్సై శివానందం ఆధ్వర్యంలో పోలీసులు బ్యారికేడ్లు, కోన్లు ఏర్పాటు చేశారు. రాజా పుల్ చౌర స్తాలో ఎలాంటి వేగ నియంత్రికలు లేకపోవడంతో వాహనాలు, ముఖ్యంగా లారీలు, భారీ కంటైనర్లు, బస్సులు పరి మితికి మించిన వేగంతో వెళ్తున్నాయని, ఈ కారణంగా రహదారిని దాటుతున్న పాదచారులు, చిన్నపాటి వాహనాలు తరచూ ప్రమాదాలకు గురవు తున్నాయని ఎస్సై శివానందం పేర్కొన్నారు. సర్వీసు రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జీపులు, ఆటోలు, ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలు రహదారి పక్కన నిలుపరాదని అన్నారు.

అధ్యాపకురాలికి పీహెచ్‌డీ డాక్టరేట్

డాక్టరేట్ అందుకుంటున్న అనిత

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 20: జిల్లా కేంద్రానికి సమీపంలోని పిల్లలమర్రి ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో పొలి టికల్ సైన్స్ అధ్యాపకురాలిగా పనిచేస్తున్న అనిత పీహెచ్‌డీ డాక్టరేట్ సాధించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల రాజనీతిశాస్త్రం విభాగం అసిస్టెంట్ ప్రొ ఫెసర్ డా.చల్లమల వెంక టేశ్వర్లు పర్యవేక్షణలో 'ఏ సోషియో పొలి టికల్ స్టడీ ఆఫ్ ఎస్సీ అండ్ ఎస్టీ రిప్రెసెంటేటివ్స్ ఇన్ తెలంగాణ స్టేట్-ఏ కేస్ స్టడీ ఆఫ్ మహబూబ్‌నగర్ డిస్ట్రిక్ట్' అనే అంశంపై చేసిన పరి శోధకు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని పద్మావతికాల నీలో నివాసముంటున్న అధ్యాపకురాలు అనితను ప్రిన్సిపాల్ జయప్రద, వైస్ ప్రిన్సిపాల్ అపర్ణ సుమాంజలి, అధ్యాపక బృందం అభినందించారు.

ఎన్మన్‌గండ్లలో దర్గా ఉత్సవాలు

దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు

నవా బ్‌పేట, ఫిబ్రవరి 20: ఎన్మన్‌గండ్ల గ్రామ శివారులోని గౌస్ ఏ పాక్ దర్గా ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వ హించారు. కులమతాలకు అతీతంగా గ్రామస్తులు ఉత్సవాల్లో పాల్గొన్నారు. దర్గా వ్యవస్థాపక వంశస్థుడు అజ్మీర్ షరీఫ్, రియాజ్ షరీఫ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గ్రామస్తులు పలువురు మొక్కులు చెల్లిం చుకున్నారు. జమ్ము, అజార్, గౌస్ మియా, రఘువీర్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

జేపీఎన్‌సీఈలో ప్రాంగణ ఎంపికలు

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 20: ప్రాంగణ ఎంపికల్లో విజయం సాధించిన అభ్యర్థులు ఉద్యోగంలో చేరి ప్రతిభ కనబర్చి ఉన్నత స్థాయికి ఎదగాలని జేపీఎన్‌సీఈ వైర్మన్ కేఎస్.రవికుమార్ ఆకాంక్షించారు. గురువారం ధర్మాపూర్ సమీపంలోని జేపీఎన్‌సీఈలో చివరి సంవత్సరం ఇంజినీరింగ్ విద్యార్థులకు తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో హైదరా బాద్ జస్ట్‌డయల్ లిమిటెడ్ కంపెనీలో ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలకు ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు రాత పరీక్ష, మౌఖిక పరీక్షల అనంతరం మొత్తం వందమంది పాల్గొనగా 16 మంది ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలకు ఎంపిక యారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను వైర్మన్ అభినం డించారు. నెస్ట్ వేవ్ శిక్షణ సంస్థ ద్వారా నిర్వ హిస్తున్న శిక్షణ విద్యార్థులకు ఉద్యోగ ఎంపికకు దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, జస్ట్‌డయల్ లిమిటెడ్ కంపెనీ హెచ్‌ఆర్ మేనేజర్ మహేంద్రరెడ్డి, కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి ప్రవీణ్‌కుమార్, పరీక్షల నిర్వహణ అధికారి సందీప్‌కుమార్, ఫైనల్ ఇయర్ విద్యార్థులు పాల్గొన్నారు.

హామీలను నేరవేర్చాలి

నారాయణపేటరూరల్, ఫిబ్రవరి 20 : ఎన్నికల సమయంలో రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నేరవేర్చాలని బీఆర్ఎస్ యువజన నాయకుడు వెంకటేశ్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు రేవం తెడ్డి పేట మినీస్టేడియంలో జరిగిన బహిరంగసభలో నియోజకవర్గంలోని కోటకొండ, కాన్‌కుర్తి, గార్లపాడ్ గ్రామ పంచాయతీలను మండల కేంద్రాలుగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఇంత వరకు నేరవేర్చలేదని పేర్కొన్నారు. నేటి బహిరంగ సభలో వెంటనే ఆ గ్రామాలను మండల కేంద్రాలుగా ఏర్పాటు చేసేలా ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

ఎన్టీఆర్ కళాశాలలో కల్చరల్ ఆర్ట్, హ్యాండ్‌క్రాఫ్